# నిర్గమ కాండము 24వ అధ్యాయము

## బలిపీఠము- సమాధానబలులు- నిబంధన

1 మరియు ఆయన మోషేతో ఇట్లనెను – నీవును, అహరోనును, నాదాబును, అబీహును, ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బది
మందియు యెహోవా యొద్దకు ఎక్కి వచ్చి దూరమున సాగిలపడుడి. 2 మోషే మాత్రము యెహోవాను సమీపింపవలెను, వారు
సమీపింపకూడదు, ప్రజలు అతనితో ఎక్కి రాకూడదు. 3 మోషే వచ్చి యెహోవా మాటలన్నిటిని విధులన్నిటిని ప్రజలతో వివరించి
చెప్పెను. ప్రజలందరు యెహోవా చెప్పిన మాటలన్నిటి ప్రకారము చేసెదమని యేకశబ్దముతో ఉత్తరమిచ్చిరి. 4 మరియు మోషే
యెహోవా మాటలన్నిటిని వ్రాసి ఉదయమందు లేచి ఆ కొండ దిగువను బలిపీఠమును ఇశ్రాయేలు పన్నెండు గోత్రములు చొప్పున
పన్నెండు స్తంభములను కట్టి 5 ఇశ్రాయేలీయులలో యౌవనస్థులను పంపగా వారు దహనబలుల నర్పించి యెహోవాకు సమాధానబలు
లగా కోడెలను వధించిరి. 6 అప్పుడు మోషే వాటి రక్తములో సగము బలిపీఠముమీద ప్రోక్షించెను. 7 అతడు నిబంధన గ్రంథమును
తీసికొని ప్రజలకు వినిపింపగా వారు – యెహోవా చెప్పినవన్నియు చేయుచు విధేయులమై యుందుమనిరి. 8 అప్పుడు మోషే రక్తమును
తీసికొని ప్రజలమీద ప్రోక్షించి – ఇదిగో యీ సంగతులన్నిటి విషయమై యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని చెప్పెను.

**Exodus 24;** ***Moses is called up into the mountain, The people promise obedience.*** 24:1 And he said unto Moses, Come up unto the LORD, thou, and Aaron, Nadab, and Abihu, and seventy of the elders of Israel; and worship ye afar off. 24:2 And Moses alone shall come near the LORD: but they shall not come nigh; neither shall the people go up with him. 24:3 And Moses came and told the people all the words of the LORD, and all the judgments: and all the people answered with one voice, and said, All the words which the LORD hath said will we do. 24:4 And Moses wrote all the words of the LORD, and rose up early in the morning, and builded an altar under the hill, and twelve pillars, according to the twelve tribes of Israel. 24:5 And he sent young men of the children of Israel, which offered burnt offerings, and sacrificed peace offerings of oxen unto the LORD. 24:6 And Moses took half of the blood, and put *it* in basons; and half of the blood he sprinkled on the altar. 24:7 And he took the book of the covenant, and read in the audience of the people: and they said, All that the LORD hath said will we do, and be obedient. 24:8 And Moses took the blood, and sprinkled *it* on the people, and said, Behold the blood of the covenant, which the LORD hath made with you concerning all these words.

## యెహోవా మహిమ ప్రత్యక్షము

9 తరువాత మోషే అహరోను నాదాబు అబీహు ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు ఎక్కిపోయి 10 ఇశ్రాయేలీయుల
దేవుని చూచిరి. ఆయన పాదముల క్రింద నిగనిగలాడు నీలమయమైన వస్తువు వంటిదియు ఆకాశమండలపు తేజమువంటిదియు
ఉండెను. 11 ఆయన ఇశ్రాయేలీయులలోని ప్రధానులకు ఏ హానియు చేయలేదు; వారు దేవుని చూచి అన్నపానములు పుచ్చుకొనిరి.

***The glory of the Lord appears.*** 24:9 Then went up Moses, and Aaron, Nadab, and Abihu, and seventy of the elders of Israel: 24:10 And they saw the God of Israel: and *there was* under his feet as it were a paved work of a sapphire stone, and as it were the body of heaven in *his* clearness. 24:11 And upon the nobles of the children of Israel he laid not his hand: also they saw God, and did eat and drink.

## మోషే దేవుని కొండమీదికి

12 అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను – నీవు కొండయెక్కి నాయొద్దకు వచ్చి అచ్చటనుండుము; నీవు వారికి బోధించునట్లు
నేను వ్రాసిన ఆజ్ఞలను, ధర్మశాస్త్ర మును, రాతిపలకలను నీకిచ్చెదననగా 13 మోషేయు అతని పరిచారకుడైన యెహోషువయు లేచిరి.
మోషే దేవుని కొండమీదికి ఎక్కెను. 14 అతడు పెద్దలను చూచి – మేము మీ యొద్దకు వచ్చువరకు ఇక్కడనే యుండుడి; ఇదిగో
అహరోనును హూరును మీతో ఉన్నారు; ఎవనికైనను వ్యాజ్యెమున్న యెడల వారియొద్దకు వెళ్లవచ్చునని వారితో చెప్పెను. 15 మోషే
కొండమీదికి ఎక్కినప్పుడు ఆ మేఘము కొండను కమ్మెను. 16 యెహోవా మహిమ సీనాయి కొండమీద నిలిచెను; మేఘము ఆరు
దినములు దాని కమ్ముకొనెను; ఏడవ దినమున ఆయన ఆ మేఘములో నుండి మోషేను పిలిచినప్పుడు 17 యెహోవా మహిమ ఆ
కొండ శిఖరము మీద దహించు అగ్నివలె ఇశ్రాయేలీయుల కన్నులకు కనబడెను. 18 అప్పుడు మోషే ఆ మేఘములో ప్రవేశించి
కొండమీదికి ఎక్కెను. మోషే ఆ కొండమీద రేయింబగలు నలుబది దినములుండెను.

***Moses goes up into the mountain.*** 24:12 And the LORD said unto Moses, Come up to me into the mount, and be there: and I will give thee tables of stone, and a law, and commandments which I have written; that thou mayest teach them. 24:13 And Moses rose up, and his minister Joshua: and Moses went up into the mount of God. 24:14 And he said unto the elders, Tarry ye here for us, until we come again unto you: and, behold, Aaron and Hur *are* with you: if any man have any matters to do,

let him come unto them. 24:15 And Moses went up into the mount, and a cloud covered the mount. 24:16 And the glory of the LORD abode upon mount Sinai, and the cloud covered it six days: and the seventh day he called unto Moses out of the midst of the cloud. 24:17 And the sight of the glory of the LORD *was* like devouring fire on the top of the mount in the eyes of the children of Israel. 24:18 And Moses went into the midst of the cloud, and gat him up into the mount: and Moses was in the mount forty days and forty nights.